తెలుగు డిజిటల్ దినపత్రిక
# సిరి
...People Voice | www.siridaily.com
సోమవారం, ఆగస్టు 04, 2025 | సంపుటి-1 సంచిక-235 పేజీలు- 11
The Largest Readers Local Digital Daily

## ప్రజా సమస్యలను తీర్చడమే లక్ష్యం



- విడతల వారీగా హామీల అమలు
- రేషన్ కార్డు ద్వారా పథకాలు వర్తిస్తాయి
- ప్రభుత్వ పాఠశాలల్లో మంచి విద్య
- పది వేల టీచర్స్ పోస్టులను భర్తీ చేశాం
- ఇందిరమ్మ పేరుతో ఇళ్లు అందిస్తున్నాం
- ఇండ్ల బిల్లుల కోసం దళారులను నమ్మి మోసపోవద్దు
- ఇన్‌చార్జి మంత్రి వివేక్

5



సిరి ఫోకస్

# దుర్గమ్మా.. అక్రమాలను ఆపేదెవరు?

### కలెక్టర్ సారూ.. పట్టించుకోరా...భక్తుల సూటి ప్రశ్న

- ఏడుపాయల అక్రమ నిర్మాణాలపై అధికారుల మౌనం
- ముడుపుల మత్తులో ప్రభుత్వ పెద్దలు ?
- మంజీర నది మధ్యలో అడ్డగోలు కట్టడాలు
- ప్రభుత్వ ఖజానాకు గండి
- కబ్జాదారులతో అధికారుల లాలూచీ ?
- నాలా సర్టిఫికెట్ జారీలో రెవెన్యూ, పంచాయతీల పాపం
- అనుమతి ఇంటికి, కట్టింది లాడ్జీలు
- బఫర్ జోన్‌ను మింగిన ఘనులు
- అధికారుల మౌనం వెనుక మతలబు ఏమిటి?
- భక్తుల జేబుకు చిల్లు పెడుతున్నా పట్టించుకోరా ?

3





ఏడుపాయల వనదుర్గామాత ప్రాంతం అక్రమాలకు నిలయంగా మారింది..ఏడుపాయలకు వచ్చే భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకొని కొందరు అక్రమార్కులు ఇష్టారీతిగా నిర్మాణాలు చేపడుతున్నారు.. నది మధ్యలో బఫర్ జోన్ పరిధిలో వాణిజ్య కట్టడాలు నిర్మించి భక్తులను దోచుకుంటున్నారు. ప్రశాంత వాతావరణానికి, మంజీరా నది గలగల మధ్య వెలసిన ఏడుపాయల కబ్జాదారులకు నిలయంగా మారింది..ఇక్కడ జరుగుతున్న అక్రమాలపై సిరి దినపత్రిక పలు కథనాలను ప్రచురించింది. దీంతో ఇరిగేషన్ అధికారులు స్పందించి నిర్మాణాలు బఫర్ జోన్‌లోనే కడుతున్నట్లు నిర్ధారించారు. ఎంపీవో అధికారి రెండు పర్యాయాలు తహసీల్దార్‌కు నోటీసులు జారీ చేసినా అధికారుల్లో చలనం కనిపించడం లేదు. ఇంత జరుగుతున్నా జిల్లా కలెక్టర్ మాత్రం చర్యలు తీసుకోకపోవడం విడ్డూరంగా ఉందని ప్రజలు విమర్శిస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా ఆకస్మిక తనిఖీలు చేపట్టి అన్ని రంగాలను ప్రక్షాళన చేస్తున్న కలెక్టర్ లక్షలాది మంది భక్తులు తరలివచ్చే ఏడుపాయల్లో జరుగుతున్న అక్రమాలపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నిస్తున్నారు. ఈ నిర్మాణాల వెనుక ఉన్నతాధికారుల అండదండలు ఉన్నందునే కేవలం నోటీసులతోనే సరిపెడుతున్నారనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి.

(ప్రత్యేక ప్రతినిధి / పాపన్నపేట-సిరిన్యూస్)




## పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం

- ప్రభుత్వం సూచించిన విధంగా మెనూ పాటించాలి
- మెదక్ కలెక్టర్ రాహుల్ రాజ్

2

## పిట్ట కూడా వాలని చెట్టు

- కార్బన్డయాక్సైడ్ ఉత్పత్తి చేసి మొక్కలు
- ప్రజల ఆరోగ్యానికి తూట్లు.. పట్టించుకోని అధికారులు

4

## పల్లెలకు రవాణా సౌకర్యంపై కత్తివేటు



- పల్లె బస్టాండ్‌లు నిశ్శబ్దంగా మారాయి
- గత వైభవం కోసం ఎదురుచూస్తున్న పల్లె ప్రజలు
- పల్లెలకు మంగళం పాడుతున్న టీజీఆర్టీసీ!
- లాభాల కోసం పల్లె ప్రయాణికులపై దెబ్బ
- గ్రామీణ బస్సులు గతం కథగా మారాయి

4

### ప్రభుత్వ సంస్థ సేవల్లో నిర్లక్ష్యం

ఒకప్పుడు పల్లెలను పట్టణాలకు కలిపే జీవనాడి, ఆ బస్సు ఇప్పుడు కేవలం పాత జ్ఞాపకం. టీజీఆర్టీసీ లాభాల కోసం, పల్లె ప్రజల రవాణాకు మంగళం పాడేస్తోంది. లాభదాయకం కాని మార్గాలను రద్దు చేస్తూ, గ్రామీణ ప్రజలను నిర్లక్ష్యం చేస్తోంది. పల్లెల బస్టాప్‌లు నిశ్శబ్దంగా మారాయి. ఎప్పుడూ కళకళలాడిన బస్సు కోసం ఎదురుచూసే కళ్ళల్లో ఇప్పుడు నిరాశ మాత్రమే మిగిలింది.




## సీపీఐ పార్టీకి 100 ఏళ్లు

- ఖేడ్‌లో సీపీఐ నాలుగవ జిల్లా మహాసభలు
- ప్రజల పక్షాన పోరాడటమే లక్ష్యం
- ఇప్పటికీ సీపీఐ పార్టీకి ప్రజాదరణ తగ్గలేదు
- కార్మికులు, పేదల పక్షాన పోరాడేది ఎర్రజెండా
- ఎమ్మెల్యే కూనమనేని సాంబశివరావు

2

# పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం

- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్
- రెసిడెన్షియల్ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్
- ప్రభుత్వం సూచించిన విధంగా మెనూ పాటించాలి
- వంటగది నిరంతరం శుభ్రపరిచి, వేడిగా ఉన్న పదార్థాలనే విద్యార్థులకు వడ్డించాలి
- నిర్వహణ అధికారులుకు, ఉపాధ్యాయులకు సూచించిన కలెక్టర్



**మెదక్ కలెక్టరేట్ ఆగస్టు 3 (సిరి న్యూస్):** హావేలి ఘనపూర్ లోని మహాత్మా జ్యోతిబా పూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల బాలుర సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాలను జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదివారం ఆకస్మిక తనిఖీ చేశారు. అక్కడి పరిసరాల పరిశుభ్రత వంటగదిని పరిశీలించి నిర్వహణ తీరును అభినందించారు.తరగతి గదులకు వెళ్లి విద్యార్థుల కు పాఠాలు బోదించి, విద్యార్థులతో మాట్లాడుతూ.. భోజనం ఎలా ఉంది? మెనూ ప్రకారంగా పెడుతున్నారా? వేడి పదార్థాల ను పెడుతున్నారా? అని విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులందరు పాఠశాల లోనే ఉండాలని,100 శాతం హాజరు నమోదు ఉండాలన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో తమ లక్ష్యాలను నిర్దేశించుకొని విద్యాపరంగా ప్రభుత్వం అందిస్తున్న వసతులను సద్వినియోగ పరచుకొని ఉత్తమ ఫలితాలు సాధించి జిల్లాకు మంచి పేరు తేవాలని సూచించారు. వంట శాలను సందర్శించి విద్యార్థుల కొరకు వండిన ఆహార పదార్థాలు పరిశీలించారు. స్టోర్ రూమ్ ను సందర్శించి నిల్వ చేసిన సరుకులను పరిశీలిస్తూ నాణ్యమైన సామగ్రిని తెప్పించుకోవాలన్నారు. తరగతి గదిలో విద్యార్థులకు పాఠాలు బోధించి వారి సామర్థ్యాలను పరీక్షించి కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు.చదువులో చక్కటి తెలివితేటలు,ఏదైనా సాధించగల సామర్థ్యం ఉన్న విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో ఉన్నారని వారి సామర్థ్యాలకు పదును పెట్టి ఉత్తమ విద్యా బోధన అందించినట్లయితే భావి భారత పౌరులుగా సమాజం గర్వించే విధంగా ముందుకు పోతారని సూచించారు.ఉపాధ్యాయులు నిరంతరం విద్యార్థులను గమనిస్తూ ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకోవాలని తెలిపారు.






# సీపీఐ పార్టీకి 100 ఏళ్లు

- ఖేడ్‌లో సీపీఐ నాలుగవ జిల్లా మహాసభలు
- రాష్ట్ర, జాతీయ మహాసభలు మూడేళ్లకోసారి జరుపుకుంటున్నాం
- ప్రజల పక్షాన పోరాడటమే లక్ష్యం
- ఇప్పటికీ సీపీఐ పార్టీకి ప్రజాదరణ తగ్గలేదు
- కార్మికులు, పేదల పక్షాన పోరాడేది ఎర్రజెండా
- కమ్యూనిస్టు పార్టీ బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్నాం
- నారాయణఖేడ్ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలి
- నిరుద్యోగం రూపుమాపేందుకు ఫ్యాక్టరీలు పెట్టాలి
- సాగుకు ఉపయోగపడేలా ప్రాజెక్టు కట్టి రైతాంగాన్ని ఆదుకోవాలి
- కొత్తగూడెం ఎమ్మెల్యే కూనమ్నేని సాంబశివరావు

**నారాయణఖేడ్ ఆగస్టు 3 (సిరి న్యూస్) :** భారత కమ్యూనిస్టు పార్టీ స్థాపించి 100 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా జిల్లా మహాసభలు నిర్వహించడం జరుగుతుందని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనమ్నేని సాంబశివరావు అన్నారు. సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ లో ఆదివారం నిర్వహించిన సిపిఐ జిల్లా మహాసభల్లో ఆయన పాల్గొన్నారు. రాష్ట్ర జాతీయ మహాసభలు మూడేళ్లకోసారి జరుపుకోవడం జరుగుతుందని తెలిపారు. అందులో భాగంగా నాలుగవ జిల్లా మహాసభలు నిర్వహిస్తున్నామన్నారు. భారతదేశంలో కమ్యూనిస్టు పార్టీ అవసరాన్ని ప్రజలు గుర్తిస్తున్నారని తెలిపారు. భారత కమ్యూనిస్టు పార్టీ స్థాపించి 100 సంవత్సరాలు పూర్తయినప్పటికీ ప్రజలు పార్టీని మరవడం లేదని తెలిపారు. ప్రజా ఉద్యమాలు కమ్యూనిస్టు పార్టీతోనే కొనసాగుతాయని తెలిపారు. కార్మికుల పక్షాన, పేదవారి పక్షాన పోరాడే జెండా కమ్యూనిస్టు పార్టీ దేనిని తెలిపారు. కమ్యూనిస్టు పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. సంగారెడ్డి జిల్లాలో పార్టీని బలోపేతం చేసేందుకు ప్రజా సమస్యలను తెలుసుకోవడం జరుగుతుందన్నారు. సంగారెడ్డి జిల్లాలో తాగు సాగునీటికి పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు. నారాయణఖేడ్ ప్రాంత అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని డిమాండ్ చేశారు.నిరుద్యోగం రూపుమాపేందుకు ఫ్యాక్టరీలు పెట్టాల్సిన అవసరం ఉందన్నారు.సాగుకు ఉపయోగపడేలా ప్రాజెక్టు కట్టి రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. బీసీ రిజర్వేషన్లను ఆమోదం తెలిపేలా రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రపతికి నివేదిక పంపడం జరిగిందన్నారు. దాన్ని రాష్ట్రపతి ఆమోదం చేయాల్సి ఉందని తెలిపారు. దీనికి బిజెపి స్వార్థం కోసం అడ్డుపడుతుందని విమర్శించారు. కాలేశ్వరం ప్రాజెక్టు లో తప్పు చేసిన ఎంతటి పెద్దవారినైనా, వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# బీసీ రిజర్వేషన్ల బిల్లుకు చట్టబద్ధత కల్పించాలి

- ఎమ్మెల్యే డాక్టర్ సంజీవరెడ్డి

**నారాయణఖేడ్ ఆగస్టు 3 (సిరి న్యూస్):** నారాయణఖేడ్ పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో శాసనసభ్యులు డాక్టర్ సంజీవరెడ్డి, మాట్లాడుతూ..ఈ నెల 5న పార్లమెంట్‌లో కాంగ్రెస్ ఎంపీ వాయిదా తీర్మాణం 6న జంతర్‌మంతర్ వద్ద ధర్నా బీసీ రిజర్వేషన్ల బిల్లుకు పార్లమెంటులో చట్టబద్ధత కల్పించాలి. తెలంగాణ ప్రభుత్వం కులగణన చేపట్టి అసెంబ్లీలో బిల్లును అన్నిపార్టీల మద్దతు కూడగట్టి తొమ్మిదో షెడ్యూల్‌లో చేర్చి పార్లమెంటులో బిల్లు పెట్టి చట్టబద్ధత కల్పించడానికి కేంద్రానికి పంపిందన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మాత్రం ఉలుకు పలుకు లేనివిధంగా వ్యవహరిస్తోందన్నారు. కేంద్రం స్పందించి చట్టబద్ధత కల్పించాలనే డిమాండుతో ఈనెల 5న పార్లమెంటులో కాంగ్రెస్ ఎంపీలు వాయిదాతీర్మానం ఇవ్వనుండగా రాష్ట్రం నుంచి నాయకులు, ప్రజాప్రతినిధులు, బీసీలతో 6న ఢిల్లీ జంతర్‌మంతర్‌వద్ద ధర్నా, 7న రాష్టపతి ద్రౌపతి ముర్ముకు వినతిపత్రం అందజేయనున్నట్లు తెలిపారు. జంతర్ మంతర్ వద్ద ధర్నా కోసం ఖేడ్ నియోజకవర్గంనుంచి 20 మంది కార్యకర్తలు తరలివెళ్లనున్నారని ఆయన వివరించారు.





# దుర్గమ్మా.. అక్రమాలను ఆపేదెవరు?

సిరి ఫోకస్

## కలెక్టర్ సారూ.. పట్టించుకోరా...భక్తుల సూటి ప్రశ్న

- ఏడుపాయల అక్రమ నిర్మాణాలపై అధికారుల మౌనం
- ముడుపుల మత్తులో ప్రభుత్వ పెద్దలు ?
- మంజీర నది మధ్యలో అడ్డగోలు కట్టడాలు
- ప్రభుత్వ ఖజానాకు గండి
- కబ్జాదారులతో అధికారుల లాలూచీ ?
- నాలా సర్టిఫికెట్ జారీలో రెవెన్యూ, పంచాయతీల పాపం
- అనుమతి ఇంటికి, కట్టింది లాడ్జీలు
- బఫర్ జోన్‌ను మింగిన ఘనులు
- అధికారుల మౌనం వెనుక మతలబు ఏమిటి?
- భక్తుల జేబుకు చిల్లు పెడుతున్నా పట్టించుకోరా ?

**ఏడుపాయల వనదుర్గామాత ప్రాంతం అక్రమాలకు నిలయంగా మారింది..ఏడుపాయలకు వచ్చే భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకొని కొందరు అక్రమార్కులు ఇష్టారీతిగా నిర్మాణాలు చేపడుతున్నారు.. నది మధ్యలో బఫర్ జోన్ పరిధిలో వాణిజ్య కట్టడాలు నిర్మించి భక్తులను దోచుకుంటున్నారు. ప్రశాంత వాతావరణానికి, మంజీరా నది గలగల మధ్య వెలసిన ఏడుపాయల కబ్జాదారులకు నిలయంగా మారింది..ఇక్కడ జరుగుతున్న అక్రమాలపై సిరి దినపత్రిక పలు కథనాలను ప్రచురించింది. దీంతో ఇరిగేషన్ అధికారులు స్పందించి నిర్మాణాలు బఫర్ జోన్‌లోనే కడుతున్నట్లు నిర్ధారించారు. ఎంపీవో అధికారి రెండు పర్యాయాలు తహసీల్దార్‌కు నోటీసులు జారీ చేసినా అధికారుల్లో చలనం కనిపించడం లేదు. ఇంత జరుగుతున్నా జిల్లా కలెక్టర్ మాత్రం చర్యలు తీసుకోకపోవడం విడ్డూరంగా ఉందని ప్రజలు విమర్శిస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా ఆకస్మిక తనిఖీలు చేపట్టి అన్ని రంగాలను ప్రక్షాళన చేస్తున్న కలెక్టర్ లక్షలాది మంది భక్తులు తరలివచ్చే ఏడుపాయల్లో జరుగుతున్న అక్రమాలపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నిస్తున్నారు. ఈ నిర్మాణాల వెనుక ఉన్నతాధికారుల అండదండలు ఉన్నందునే కేవలం నోటీసులతోనే సరిపెడుతున్నారనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి.**

(ప్రత్యేక ప్రతినిధి / పాపన్నపేట-సిరిన్యూస్)



ఏడుపాయల శ్రీ వన దుర్గభవాని దేవాలయ పరిసర ప్రాంతాలలో ఉన్న మంజీరా నది మధ్యలో బఫర్ జోన్ పరిధిలో అడ్డగోలుగా నిర్మించిన వాణిజ్య కట్టడాలు ఇప్పుడు పెద్ద వివాదానికి దారితీస్తున్నాయి. ఈ నిర్మాణాలకు ఇంటి నిర్మాణం పేరుతో అనుమతులు తీసుకొని, వాణిజ్య నిర్మాణాలైనా లాడ్జీలు, రెస్ట్ రూములు నిర్మించడంపై తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. సిరి దినపత్రికలో వరుస కథనాల తర్వాత, నీటిపారుదల శాఖ అధికారులు, ఎంపీఓ, పంచాయతీ సెక్రెటరీ తహసిల్దార్ కు రెండవసారి నోటీసులు జారీ చేయడం ఈ వ్యవహారంలోని తీవ్రతను తెలియజేస్తోంది. అయితే ఈ అక్రమాలపై ఉన్నతాధికారుల మౌనం అనేక అనుమానాలకు తావిస్తోంది. జిల్లాలో ఏ చిన్న తప్పు జరిగినా వెంటనే స్పందించే అధికారులు, ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టే ఇలాంటి పెద్ద అక్రమాలపై ఎందుకు మౌనంగా ఉన్నారు? ఇది కేవలం నిర్లక్ష్యమా లేక అధికారుల కుమ్మక్కా అనే ప్రశ్నలు ఇప్పుడు బలంగా వినిపిస్తున్నాయి.

### ప్రభుత్వ ఆదాయానికి గండి...

ఏడుపాయల మంజీరా నది మధ్యలో నదికి ఆనుకుని ఉన్న సర్వే నంబర్ 144, 145లోని వ్యవసాయ భూమి బఫర్ జోన్ పరిధిలోకి వస్తుందని తెలిసి కూడా రెవెన్యూ అధికారులు నాలా కన్వర్షన్ సర్టిఫికెట్ జారీ చేయడం ఈ అక్రమాలకు తొలి అడుగుగా కనిపిస్తోంది. ఈ సర్టిఫికెట్‌ను ఆధారంగా చేసుకుని, ఇంటి నిర్మాణాలకు మాత్రమే అనుమతులు తీసుకొని గ్రామ పంచాయతీ సెక్రెటరీలను తప్పుదోవ పట్టించి ఏకంగా 9 మంది యజమానులు వాణిజ్య నిర్మాణాలను చేపట్టారు. ఈ నిర్మాణాల వల్ల ప్రభుత్వానికి, నాగుసానిపల్లి గ్రామ పంచాయతీకి భారీగా నష్టం వాటిల్లుతోంది.

### అధికారులకు భారీగా ముడుపులు ?

ఈ అక్రమ నిర్మాణాల వెనుక భారీగా ముడుపులు చేతులు మారాయని స్థానికంగా తీవ్ర చర్చ జరుగుతోంది. పంచాయతీ అధికారుల నుంచి ఉన్నతాధికారుల వరకు అందరూ ముడుపులు తీసుకున్న తర్వాతే ఈ నిర్మాణాలు జరిగాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఏ ఒక్క అధికారి కూడా ఈ నిర్మాణాలను కట్టడి చేయడానికి ప్రయత్నించకపోవడం ఈ ఆరోపణలకు మరింత బలం చేకూరుస్తోంది. 'తిలా పాపం తలా పిడికెడు' అన్నట్లుగా అధికారుల తీరు ఉందని ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ప్రజల సొమ్ము దుర్వినియోగమవుతుంటే, అధికారులు చేతులు కట్టుకుని కూర్చోవడం వారి బాధ్యతారాహిత్యాన్ని స్పష్టం చేస్తోంది. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ తక్షణమే దృష్టి సారించి, నిష్పక్షపాతంగా విచారణ జరిపి, దోషులను కఠినంగా శిక్షించాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. లేకపోతే, అధికారులపై ఉన్న విశ్వాసం పూర్తిగా సన్నగిల్లుతుందని, ఇదే అదనుగా భావించి మరి కొంతమంది బఫర్ జోన్ పరిధిలో నిర్మాణాలు చేపట్టే ఆస్కారం ఉందని ప్రజలు, భక్తులు అభిప్రాయపడుతున్నారు.

### నాలా సర్టిఫికెట్ ఎలా ఇచ్చారు ?

ఇంటి నిర్మాణాల పేరుతో వాణిజ్య నిర్మాణాలు నిర్మించడానికి పంచాయతీ అధికారులు ఎలా అనుమతిచ్చారనేది ప్రశ్నార్థకంగా మారింది. ఈ తప్పుడు పనులు చేసిన యజమానులపై ఎలాంటి చర్యలు తీసుకుంటారనే దానిపై అధికారుల నుంచి ఎలాంటి సమాధానం లేదు. లే అవుట్ లేకుండానే గుంటల వారీగా రిజిస్ట్రేషన్లు చేయడం, నాలా సర్టిఫికెట్లు ఇవ్వడం వంటివి అధికారుల కక్కుర్తికి నిదర్శనంగా నిలుస్తున్నాయి.



# పల్లెలకు రవాణా సౌకర్యంపై కత్తివేటు

- పల్లె బస్టాండ్‌లు నిశ్శబ్దంగా మారాయి
- గత వైభవం కోసం ఎదురుచూస్తున్న పల్లె ప్రజలు
- పల్లెలకు మంగళం పాడుతున్న టీజీఆర్టీసీ!
- లాభాల కోసం పల్లె ప్రయాణికులపై దెబ్బ
- గ్రామీణ బస్సులు గతం కథగా మారాయి

## ప్రభుత్వ సంస్థ సేవల్లో నిర్లక్ష్యం



**ఒకప్పుడు పల్లెలను పట్టణాలకు కలిపే జీవనాడి, ఆ బస్సు ఇప్పుడు కేవలం పాత జ్ఞాపకం. టీజీఆర్టీసీ లాభాల కోసం, పల్లె ప్రజల రవాణాకు మంగళం పాడేస్తోంది. లాభదాయకం కాని మార్గాలను రద్దు చేస్తూ, గ్రామీణ ప్రజలను నిర్లక్ష్యం చేస్తోంది. పల్లెల బస్టాప్‌లు నిశ్శబ్దంగా మారాయి. ఎప్పుడూ కళకళలాడిన బస్సు కోసం ఎదురుచూసే కళ్ళల్లో ఇప్పుడు నిరాశ మాత్రమే మిగిలింది.**

**పాపన్నపేట, సిరి న్యూస్**

### పల్లె ప్రజల రవాణా హక్కుకు లాభాల పేరుతో తెర!

ప్రభుత్వ సంస్థగా ప్రజలకు సేవ చేయాల్సిన టీజీఆర్టీసీ, ఇప్పుడు కేవలం ఆదాయంపైనే దృష్టి పెట్టి గ్రామీణ ప్రాంతాలకు నడిచే బస్సు సర్వీసులను ఒక్కొక్కటిగా రద్దు చేస్తూ, పల్లెలను మరింత దూరంగా నెట్టేస్తోంది. నగరాలు, వాణిజ్యపరంగా లాభాలు వచ్చే మార్గాలకే ప్రాధాన్యత ఇస్తూ, పల్లెలను పూర్తిగా విస్మరిస్తోంది. ఈ ధోరణి ఇలాగే కొనసాగితే, పల్లె ప్రజలు ప్రయాణ అవకాశాలను పూర్తిగా కోల్పోయే ప్రమాదం ఉంది. ప్రయాణ హక్కును ఆదాయ వనరుగా చూడటం ప్రభుత్వ నిర్లక్ష్యానికి అద్దం పడుతోంది. ఇప్పటికైనా టీజీఆర్టీసీ స్పందించి, గ్రామీణ సేవలను పునరుద్ధరించకపోతే, అత్యధిక శాతం ప్రజలు రవాణా లేని దుస్థితిని ఎదుర్కోవలసి వస్తుంది.

### బస్సు శబ్దం వినగానే పల్లె నిండా సందడే!

ఒకప్పుడు పల్లె జీవితంలో బస్సు ఒక భాగం. ప్రతి ఉదయం, సాయంత్రం బస్సు రాకతో పల్లెలో సందడి మొదలయ్యేది. పట్టణాల నుంచి వచ్చే బంధువులు, కూతుళ్లు, కొడుకులతో ఊరంతా కళకళలాడేది. ఆ బస్సు శబ్దం వినగానే ఊరంతా పలకరింపు వచ్చిందన్నట్లుగా ఉండేది. పిల్లలు బస్సును చూసేందుకు పరుగున వెళ్లేవారు. చిరు వ్యాపారులు కూరగాయలు బుట్టలు పాలు పెరుగు కుండలు పత్రికలు ఇలా అన్నిటినీ ఆ బస్సు ద్వారా తెచ్చుకునేవారు. అది కేవలం ప్రయాణ సాధనం కాదు, పల్లె, పట్టణాల మధ్య అనుబంధాన్ని పెంచే వారధి. పల్లె సంగతులను పట్టణాలకు, పట్టణ విశేషాలను పల్లెలకు మోసుకొచ్చేది. పెళ్లిళ్లు, పండుగలు, పేరంటాలకు బస్సు లేనిదే వెళ్లే పరిస్థితి లేదు. బస్సు ప్రయాణాలు కేవలం ప్రయాణం మాత్రమే కాదు, అనేక అనుభవాలు, కష్ట సుఖాలు పంచుకునే వేదిక.

### బస్సుల స్థానంలో నిశ్శబ్దం

కాలం మారేకొద్దీ ప్రైవేట్ వాహనాల సంస్కృతి పెరిగింది. ప్రైవేట్ బస్సులు, షేర్ ఆటోలు, కార్లు, బైకులు అందుబాటులోకి వచ్చాయి. దీనితో ప్రభుత్వ బస్సుల సంఖ్య తగ్గించి క్రమంగా లిచిపోయాయి.ఇప్పుడు బస్సు ఆగే స్థలం నిశ్శబ్దంగా ఉంది. రంగుతో వెలిసిన సైన్‌బోర్డులు, వాటి చుట్టూ పెరిగిన గడ్డి మొక్కలు ఆనాటి వైభవాన్ని గుర్తుచేస్తున్నాయి. పాత తరం వారు మాత్రం అప్పట్లో ఎంత బాగుండేది. అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పల్లెలు అభివృద్ధి చెందుతున్నా, వాటిని పలకరించిన బస్సులు మాత్రం కనుమరుగయ్యాయి. ఆ బస్సుల కోసం ఎదురు చూసే ఆత్రుత, ఆ పలకరింపు, ఆ అనుబంధం.. అన్నీ ఇప్పుడు జ్ఞాపకాలుగా మాత్రమే మిగిలిపోయాయి. అని చెప్పవచ్చు పల్లె ప్రజల కోసం టీజీఆర్టీసీ తిరిగి బస్సులు నడుపుతుందా? లేక ఈ కష్టాలు అలాగే కొనసాగుతాయా? లేదా వేచి చూడాల్సిందే!

# పిట్ట కూడా వాలని చెట్టు..

## ప్రమాదకరంగా మారిన చెట్లు





- కార్బన్డయాక్సైడ్ ఉత్పత్తి చేసి మొక్కలు
- మంచి చెడు తెలుసుకోలేని స్థితిలో అధికార వర్గం
- గుడ్డిగా అనామిక చెట్లను విష హర మొక్కలను నాటుతున్నారు
- ప్రజల ఆరోగ్యానికి తూట్లు.. పట్టించుకోని అధికారులు

**రామాయంపేట ఆగస్టు 2 (సిరి న్యూస్)** గతంలో హరితహారం కార్యక్రమంలో భాగంగా పరిసరాల్లో ఉండే వేప, రాగి, మర్రి మొక్కలు లాంటివి కాకుండా విదేశాల నుండి హైబ్రిడ్ విత్తనాల ద్వారా అనేక రకాల మొక్కలను ప్రభుత్వము అధికారులు పట్టణ ప్రాంతాల్లో పల్లె ప్రాంతాల్లో కూడా రోడ్ల మధ్యలో నాటడం జరిగింది. రాక్షస రాజులైన ప్రజలకు ఆరోగ్యాన్ని ఫలాలనిచ్చే వృక్షాలను నాటినట్లు మనకు పురాణాలు ఇతిహాసాలు తెలుపుతాయి కనీసం ఆ చెట్టు పూర్వత్వాలు తెలుసుకోకుండా చెట్టును నాటడం అవివేకం. గత 50 సంవత్సరాల క్రితం కూడా మన చుట్టూ మొక్కల రూపంలో విరివిగా కనిపించే నక్షత్ర, వయ్యారిభామఅనే పేరుతో పిలిచే ఈ మొక్క 1960లో భారతదేశానికి అమెరికా వారు గోధుమ రవ్వ విద్యార్థులకు అందించడానికి పంపించినప్పుడు అందులో కలుపు మొక్క గా వచ్చి ఈరోజు మన పరిసరాల్లో పుప్పటితో శ్వాస సంబంధమైన వ్యాధులు విషపూరితమైన వాతావరణం ఏర్పరుస్తుంది. ఈ పర్యావరణ శాస్త్రజ్ఞులు ఎంతగా చెప్పినా ఇప్పటివరకు పట్టించుకోలేదు వీటి వల్ల పెంపుడు జంతువులకు మానవులకు కూడా శ్వాస సంబంధ వ్యాధులు వస్తాయని తెలిపిన అధికారులు అధికార నాయకులు ప్రభుత్వాలు ఏమాత్రం పట్టించుకోవడం లేదు. అదేవిధంగా గత ప్రభుత్వంలో హరితహారం పేరుపై పరిసరా కానీ పెట్టకుండా విదేశాల నుండి హైబ్రిడ్ విత్తనాలతో అనేక రకాల పువ్వులు పూసి తొందరగా పెరిగే చెట్లను పట్టణాలలో పల్లెల్లో రోడ్ల మధ్యలో నాటించడమే కాకుండా అధికారికంగా దానికి నీరు పోసి నాటి స్థానిక సంస్థలు ఎంతో ప్రయాసతో పెంచుకున్నారు. ఈ మధ్య కాలంలో కోనో కార్పస్ ఇవి విదేశాల్లో ఎంతో విషపూరిత వల్ల భారతదేశానికి విత్తనాలు వేసి ఇక్కడ ప్రజలను విష పూరితనం చేస్తున్నారు. తెలువదని కాదు మనం ఒక పదార్థాన్ని తీసుకునేటప్పుడు సామాన్య మానవుడు కూడా దాని గురించి తెలుసుకొని మంచిదైతే వాడుకుంటాడు లేకుంటే వదిలేస్తాడు వృక్ష వ్యవసాయ శాస్త్రవేత్తలు విశ్వరూక్షాలు ఆరోగ్య వృక్షాలను తెలియకపోవడం విచారకరం దీనిపై ఎన్నోసార్లు వార్త పత్రికల్లో టీవీ ఛానల్ లో ముత్తుకున్న ఇప్పటివరకు పట్టించుకోకపోవడం శోచనీయం ఆరోగ్యాలని దెబ్బ తీసే ఇలాంటి చెట్లను నాటి ప్రజల ఆరోగ్యాలకు కారణం అవుతున్న వారిపై ఎలాంటి చర్యలకు అర్థం కావాలి కనీసం చేసిన పొరపాటును సరిదిద్దుకొని ఆ చెట్లను తొలగించవలసిన అవసరం జిల్లాస్థాయి అధికారుల నుండి స్థానిక సంస్థలు కూడా యుద్ధ ప్రాతిపదికన ఈ మొక్కలను తొలగించుకుంటే మునుమందు ఆరోగ్యాలు పూర్తిగా దెబ్బ తింటాయని పర్యావరణ అంటున్నారు. అధికారులు నిర్లక్ష్యం వీడి అకారణమైన వృక్షాలను తొలగించాలని ప్రజలు పర్యావరణవేత్తలు తెలుపుతున్నారు. ఇలా కాకపోతే ఆరోగ్య పరిరక్షణపై ముందుకు వెళ్లడానికి పర్యావరణ వేత్తలు సిద్ధమవుతున్నారు. స్థానికంగా మున్సిపాలిటీ పరిధి నుండి గ్రామపంచాయతీ వరకు ఈ విషపూరిత చెట్లు నాటడానికి కారణం ఎవరైతే కారణమయ్యారు వారే వీటిని తొలగించవలసిన అవసరం ఉంది. ఏమి నిర్లక్ష్యం వహించిన తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని ప్రజలు పర్యావరణ వేత్తలు అంటున్నారు.



# ప్రజా సమస్యలను తీర్చడమే లక్ష్యం



- విడతల వారీగా హామీల అమలు
- రేషన్ కార్డు ద్వారా పథకాలు వర్తిస్తాయి
- ఇన్‌చార్జి మంత్రి వివేక్

**సిద్దిపేట ప్రతినిధి, ఆగస్టు 3 (సిరి న్యూస్) :** ప్రజా సమస్యలను తీర్చడమే ప్రభుత్వ లక్ష్యమని, ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు విడతలవారీగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పథకాలు అమలు చేస్తున్నాడని జిల్లా ఇన్చార్జి మంత్రి వివేక్ అన్నారు. గజ్వేల్ నియోజకవర్గంలోని వర్గల్, గజ్వేల్, జగదేవ్పూర్, మర్కుక్, ములుగు మండలాలలో ఏర్పాటుచేసిన నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై నియోజకవర్గంలోని 3967 కొత్త రేషన్ కార్డుల మంజూరు ప్రొసీడింగ్లను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ,ప్రజల సమస్యలను తీర్చడమే ప్రభుత్వ లక్ష్యం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో బీద ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లు, 200 యూనిట్ల వరకు ఫ్రీ కరంట్, నాణ్యమైన ఉచిత విద్యా, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.ఐదు వందలకే గ్యాస్ సిలిండర్ తదితర సంక్షేమ పథకాలను అందిస్తున్నామని, బీద ప్రజలు కడుపునిండా తృప్తిగా తినాలని రూ.12000 కోట్లతో రాష్ట్రంలో సన్నబియ్యం పథకం ను అమలు చేస్తున్నామన్నారు. ఆదివారం గజ్వేల్ నియోజకవర్గం లో 3967 కొత్త రేషన్ కార్డ్లను పంపిణీ చేశాననీ, పాత రేషన్ కార్డులో 17913 మంది సభ్యులను అదనంగా చేర్చినామన్నారు. రేషన్ కార్డుల ద్వారా అనేక పథకాలు వస్తాయని,లబ్ధిదారులు ఉపయోగించుకోవాలన్నారు. పేద విద్యార్థులకు మంచి విద్య అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర వ్యాప్తంగా పది వేల టీచర్స్ పోస్టులను భర్తీ చేసామన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో మంచి విద్య అందుతుందని, జిల్లాలోని తల్లిదండ్రులు వారి పిల్లలను పిల్లలను ప్రభుత్వ పాఠశాలలలోనే చదివించాలన్నారు. పన్నెండు సంవత్సరాల క్రితం ఇందిరమ్మ పేరుతో ఇండ్లను పేద ప్రజలకు అందించామని, పదిహేడు లక్షల ఇండ్లు రానున్న మూడు ఏండ్లలో రాష్ట్ర వ్యాప్తంగా అందించాలనేది రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల బిల్లుల కోసం దళారులను నమ్మి మోసపోవద్దని,ప్రభుత్వం పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్ల బిల్లులను నేరుగా లబ్ధిదారులకే చెల్లిస్తుందన్నారు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరై ఇల్లు కట్టుకునే స్తోమత లేని వారికి ముందస్తుగా ఒక లక్ష రూపాయల రుణమును స్వయం సహాయక సంఘాల ద్వారా అందిస్తున్నామని,అర్హత ఉండి ఇప్పుడు ఇల్లు మంజూరు కానీ వారు నిరుత్సాహ పడద్దని, రెండో విడతలో ఇస్తామన్నారు. గత ప్రభుత్వం ఎనిమిది లక్షల కోట్ల రూపాయల అప్పు చేసిందని,వాటికి ప్రతి నెల 6000 కోట్ల రూపాయలను ప్రభుత్వం మిత్తి కడుతుందన్నారు. ప్రభుత్వానికి వచ్చే ఆదాయం పెరగలేదు కానీ ఖర్చు మాత్రం ఖర్చు పెరిగిందన్నారు. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ప్రజల సమస్యలను తీర్చాలనే ఉద్దేశంతో ఇతర ఖర్చులు తగ్గించుకొని సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామన్నారు. కొత్త రేషన్ కార్డుల మంజూరు, పాత రేషన్ కార్డుల్లో కొత్తగా పేర్లు చేర్చడం మూలంగా ప్రస్తుతం ఉన్న రేషన్ షాప్ లపై భారం పడుతుందని..కాబట్టి ప్రజల కోరిక మేరకు జరగబోయే రాష్ట్ర క్యాబినెట్ లో కొత్త రేషన్ షాప్ ఏర్పాటు గురించి క్యాబినెట్ ముందు ఉంచుతానని,జిల్లాలో త్వరగా కొత్త రేషన్ షాపులు మంజూరు అయ్యేలా కృషి చేస్తానన్నారు.



# నేనే రాజు నేనే మంత్రి



- కొల్చారం బీసీ హాస్టల్ వార్డెన్ నిర్వాకం
- విద్యార్థుల పట్ల సైకో తత్వం
- ఒక విద్యార్థి పట్ల మరో విద్యార్థి ర్యాగింగ్
- వెలుగులోకి వచ్చి తల్లితండ్రుల ఫిర్యాదు
- ఇన్‌చార్జి నెపంతో డ్యూటీకి డుమ్మాలు




**కొల్చారం ఆగస్టు 3 (సిరి న్యూస్) :** మండల కేంద్రమైన కొల్చారం లోని బీసీ వెల్ఫేర్ హాస్టల్ వార్డెన్ నేనే మంత్రి నేనే రాజు అంటూ విధులు కొనసాగిస్తున్నారు ఏమే ఇలా ఉంటే కిందిస్థాయి ఉద్యోగులు విద్యార్థుల పట్ల సైకోగా వ్యవహరిస్తున్నారు. విద్యార్థులకు మంచి వసతి కల్పించి విద్యాబుద్ధులు నేర్పించాలన్న ప్రభుత్వ ఉద్దేశం కొందరు అధికారుల తీరు నీరు నీరు గారుస్తుంది. మండల కేంద్రంలో కొల్చారంలోని బీసీ వసతిగృహం అధికారిని ఉమారాణి స్థానికంగా ఉండకుండా విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారు శనివారం రాత్రి వసతిగృహంలోని ఒక 10వ తరగతి విద్యార్థి తొమ్మిదవ తరగతి విద్యార్థిని పత్రికా భాషలో రాయకుండా చేసిన విధానం ఉంది ఇబ్బందులకు గురి చేయడంతో సదరు విద్యార్థి తల్లిదండ్రులకు సమాచారం అందించడంతో ఆదివారం వారు వసతి గృహం వద్ద ఆందోళనకు దిగారు హాస్టల్ వార్డెన్ ఉమారాణితో వాగ్వాదం చేశారు విద్యార్థులు కు సరైన వసతులు కల్పించకుండా ఇబ్బందులకు గురిచేస్తుంది హాస్టల్లో వసతి కోసం వచ్చిన విద్యార్థులను జాయిన్ చేసుకోకుండా పంపించి వేస్తుంది అని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు హాస్టల్ వంట మనిషి విద్యార్థులకు సరైన భోజనం వడ్డించకుండా బూతు మాటలు దుర్భాషలాడుతుందని విద్యార్థులు ఆరోపించారు అలాగే వాచ్మెన్ నర్సింలు ప్రతి విషయంలో కలగజేసుకొని వసతి గృహ అధికారి విధులను ఆయనే నిర్వహిస్తున్నారు దీంతో 120 మంది ఉండాల్సిన వసతి గృహంలో 100 మంది విద్యార్థులు కూడా జాయిన్ చేసుకోలేదు ఎందుకు జాయిన్ చేసుకోవడం లేదని ప్రశ్నిస్తే నేనింతే నా ఇష్టం ఇంతే అన్నట్లు ప్రవర్తిస్తుంది వసతి గృహ అధికారిని ఉమారాణి సంబంధిత ముగ్గురు వ్యక్తులు ఉమారాణి నరసింహులు వంటమనిషిపై చర్యలు తీసుకోవాలని స్థానికులు విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు బీసీ హాస్టల్ వార్డెన్ కు ఎన్నిసార్లు ఫోన్ చేసినా తాను ఇంచార్జ్ వార్డెన్ అని సర్జనా కొల్చారం రెండు హాస్టల్లో విధులు నిర్వహించాల్సింది ఉండగా ఫోన్ చేసినప్పుడు జిల్లా కలెక్టర్ ఆఫీస్ లో ఉన్నానని చెబుతున్నారు తల్లిదండ్రులు వచ్చిన మీడియా వెళ్లిన ఎప్పుడూ అందుబాటులో ఉండదు స్థానిక ఎస్ఐ వివరణ అహ్మద్ మోహిఉద్దీన్ మండల కేంద్రమైన కొల్చారం లో బీసీ హాస్టల్ లో జరిగిన ర్యాగింగ్ విషయంపై వివరణ కోరగా ఈ విషయం తనకు తెలియదని ఎవరు కూడా ఫిర్యాదు చేయలేదని అన్నారు..

# స్నేహితుల దినోత్సవం



**చేగుంట ఆగస్ట్ 3 (సిరి న్యూస్):** లయన్స్ క్లబ్ ఆఫ్ చేగుంట ఆధ్వర్యంలో,స్నేహితుల దినోత్సవం సందర్భంగా,లైన్స్ మిత్రులందరూ స్నేహితుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా లైన్స్ మిత్రులందరూ, ఒకరికి,ఒకరు ఆప్యాయంగా,పలకరించుకొని,మన స్నేహం చిరకాలం ఇలాగే కొనసాగాలని ఆకాంక్షించారు. క్లబ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ గమాట్లాడుతూ ఇప్పుడున్న, బిజీ లైఫ్ లో ఇలాంటి స్నేహితుల పలకరింపులు మనసుకు ఎంతో ఆత్మస్థైర్యాన్ని, ఉత్సాహాన్ని,ఉల్లాసాన్ని,ఇస్తాయని మన ఆరోగ్యానికి ఇలాంటి స్నేహపూర్వకమైన పలకరింపులు ఎంతో బలాన్నీ,ధైర్యాన్ని,ఇస్తాయని కొనియాడారు . అనంతరం క్లబ్ సభ్యులు ఒకరికి ఒకరు ఫ్రెండ్షిప్ బ్యాండ్లు కట్టుకొని వారి యొక్క స్నేహాన్ని వెలువరించారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు లయన్ శంభుని శ్రీనివాస్,సెక్రెటరీ లయన్ పులబోయిన నాగరాజు, డిఎస్ లయన్ ద్యావ లింగమూర్తి, డిసి సిహెచ్ నర్సింలు, జోనల్ చైర్ పర్సన్ ఆకుల సుఖేందర్, ఫాస్ట్ ప్రెసిడెంట్ దాసోజు వీర బ్రహ్మం, బుర్కా నాగరాజు, సభ్యులు రజ నకు రామచంద్రం,లయన్ గోపి, దాలే అమరేందర్, తోడుపునూరి నాగరాజు, పాల్గొన్నారు.

# మండల సంక్షేమ సంఘం ఏర్పాటు చేయాలి

- సానుకూలంగా స్పందించిన జిల్లా కార్యావర్గం
- సమూహంగా ఉంటేనే సమాజంలో గుర్తింపు
- జిల్లా ఫొటో వీడియోగ్రాఫర్స్ సంక్షేమ సంఘం అధ్యక్షులు కంచి ఆనంద్



**మెదక్ కలెక్టరేట్ ఆగస్టు 3 (సిరి న్యూస్)** : ఘనపూర్ మండలంలో ఫోటో అండ్ వీడియోగ్రాఫర్స్ సంక్షేమ సంఘం ఏర్పాటు చేయాలనీ ఆదివారం మెదక్ జిల్లా ఫోటో,వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం కార్యవర్గాన్ని కలిసి వినతి పత్రం ఇచ్చారు. జిల్లా అధ్యక్షులు కంచి ఆనంద్ మాట్లాడుతూ అభివృద్ధి చెందుతున్న పరిజ్ఞానానికి సాక్ష్యంగా ఉండేది ఫోటోనే అని అన్నారు. తెలంగాణ ప్రాంతం ఏర్పాటు తర్వాతనే ఫోటో గ్రాఫర్లకు గుర్తింపు వచ్చిందని మనం సంఘం గా ఉంటేనే మన హక్కుల సాధించుకుంటామని తెలిపారు.ఘనపూర్ మండలం లో త్వరలోనే ఫోటో&వీడియో గ్రాఫర్స్ సంఘున్ని ఏర్పాటు చేసుకుందామని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బండ చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు రామకృష్ణ, రాష్ట సహాయ కార్యదర్శి,దాసరి శ్రీధర్, జిల్లా ఔట్డోర్ ఇంచార్జ్ తలారి హరీష్ ఘనపురం మండలం ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ పాల్గొన్నారు.

# నిశ్చితార్థ వేడుకల్లో పాల్గొన్న దుబ్బాక ఎమ్మెల్యే



**చేగుంట ఆగస్టు 3 (సిరి న్యూస్) :** సిద్దిపేట శ్రీ సాయి గార్డెన్లో జరిగిన, చేగుంట మండల్ గొల్లపల్లి గ్రామానికి చెందిన మండల బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మోహన్ రెడ్డి కుమారుడు, శివ సేనారెడ్డి-జ్యోతిల నిశ్చితార్థ వేడుకల్లో,పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి,సిద్దిపేట మాజీ ఎమ్మెల్సీ ఫరూక్ హుస్సేన్,ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడు రంగయ్యగారి రాజిరెడ్డి,చేగుంట మండలం టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు నారాయణరెడ్డి,సినియర్ నాయకులు రాజిరెడ్డి, సుభాష్ రెడ్డి, విట్టల్ రెడ్డి,శ్రీకాంత్ యాదవ్, కిషన్ రెడ్డి,రామ్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# మధుర జ్ఞాపకాలును నెమరు వేసుకున్న స్నేహితులు

- స్నేహితుల ఆత్మీయ సమ్మేళనం

**చిన్నశంకరంపేట ఆగష్టు 3 (సిరి న్యూస్)** : స్నేహితుల దినోత్సవం పురస్కరించుకొని ఆదివారం చిన్నశంకరంపేట మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్ లో స్నేహితుల దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. సృష్టిలో అతి మదుర మైనది స్నేహబంధమే .అనే ఒక పదం మనసుకు సాంత్వన ఇస్తుంది. దుఃఖం తోడుగా, నీడగా నిలిచేదే స్నేహితుడే. ఆనాటి మధుర జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ, కాసేపు సరదాగా గడిపారు ఈ కార్యక్రమంలో అనిల్, ఎల్లం, లాలు ప్రసాద్, నరేష్, నర్సింలు ,వెంకట రమణ, మేడి మురళి, గిరి,ఉదయ్ ,సాయిలు,సంధ్య, సోని, అఖిల, సౌజన్య, తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న చేగుంట మాజీ ఎంపీపీ

- బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



**చేగుంట ఆగస్టు 3 (సిరి న్యూస్) :**(చేగుంట మండల పట్టణనికి చెందిన బండి ఎల్లవా మరణించిన విషయం తెలుసుకొని, మాజీ ఎంపీపీ మాసుల శ్రీనివాస్ కుటుంబ సభ్యులు వారి కుటుంబాన్ని పరామర్శించి, కుటుంబ సభ్యులకు 5,000/-రూపాయల ఆర్థిక సాయం అందజేశారు, ఈ కార్యక్రమంలో రవి,నాగరాజు,కృష్ణ మూర్తి, సిద్ధి రాములు,శ్రీను, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## మూడేళ్ల చాపల వేటకోసం రూ. 18లక్షల వేలంపాట



**మనోహరాబాద్, ఆగస్టు 3. సిరి న్యూస్:** మూడేళ్ల పాటు చెరువులో చాపలు పట్టుకునేందుకు కోసం వేసిన వేలంపాటలో ఒక వ్యక్తి రూ. 18 లక్షల 56 వేల వేలంపాటలో దక్కించుకున్నారు. ఆదివారం మండలంలోని కాళ్లకల్ ఊర చెరువు లో గ్రామ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు కరాటే మల్లేష్ ముదిరాజ్ , ఉపాధ్యక్షులు మీద పోయిన నరేష్ ముదిరాజ్ , ప్రధాన కార్యదర్శి గంట సత్యనారాయణ ఆధ్వర్యంలో చేపల వేట కోసం మూడేళ్ల పాటు నిర్వహించిన కార్యక్రమంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ వేలం పాటలో గ్రామంలోని ముదిరాజు లు వేలంపాట పాడారు. ఇందులో వీరబోయిన లక్ష్మీ నరసయ్య ముదిరాజ్ రూ. 18 లక్షల 56వేలకు వేలం పాట పాడి చేపల చెరువును దక్కించుకున్నారు. దీంతో ఆయనను స్థానిక తాజా మాజీ సర్పంచ్ నత్తి మల్లేష్ ముదిరాజ్ తో పాటు పలువురు ఘనంగా సన్మానించారు.

# దివ్యాంగురాలికి వీల్ చైర్ అందజేత



**చిన్నశంకరంపేట ఆగష్టు 3 (సిరి న్యూస్) :** మండలంలోని గజగట్లపల్లి గ్రామానికి చెందిన ముంద్రాతి లక్ష్మి అనే దివ్యాంగురాలుకు సానిక్ష ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ శివ ఆదివారం వీల్ చైర్ అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,మానవతా దృక్పథంతో తన ఫౌండేషన్ ద్వారా భవిష్యత్తులో అన్ని విధాల ఆదుకుంటానని భరోసానిచ్చారు ఈ కార్యక్రమంలో వీకెండ్ మేక్ ఏ చేంజ్ టీం అధ్యక్షుడు భార్గవ్ ఆర్యన్, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు అశోక్ నాయక్, పృథ్వీరాజ్ , సురేష్ గౌడ్, నర్సింలు, సిద్ధూ, సత్యం, సాయిబాబా, తదితరులు పాల్గొన్నారు.





# పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

- అప్రమత్తంగా వైద్య ఆరోగ్య శాఖ యంత్రాంగం
- ఇప్పటివరకు జిల్లాలో మలేరియా కేసులు నమోదు కాలేదు
- మెరుగైన వైద్య సేవలే లక్ష్యంగా ఆకస్మిక సందర్శనలు చేస్తున్న కలెక్టర్ రాహుల్ రాజ్

**రామాయంపేట ఆగస్టు 3 (సిరి న్యూస్) :** మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పరిపాలన, ప్రజల ఆరోగ్య రక్షణ కోసం ఎంతో కృషి చేయడం జరుగుతోంది. ఇందులో భాగంగా ఆదివారం సైకిల్ పై 20 కిలోమీటర్ల ప్రయాణించి రామాయంపేట ప్రభుత్వ వైద్యశాలను ఆకస్మిక సందర్శన చేయడం జరిగింది. ఎలా వెళ్ళామనేది కాదు క్షేత్రస్థాయిలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయా, లేదా అనేది లక్ష్యం అని ఆయన అంటున్నారు. విద్యా, వైద్యం పై ప్రత్యేక దృష్టి కలెక్టర్ ఆకస్మిక సందర్శనలతో క్షేత్రస్థాయిలో ప్రగతి పాలనలో మెదక్ జిల్లా ముందుంటుంది. ప్రజలు వ్యక్తిగత శారీరక పరిసరాల పరిశుభ్రతపై దృష్టి సారిస్తూ నీరు నిలవ లేకుండా చూసుకున్నట్లయితే వ్యాధులు దరి చేరకుండా మంచి ఆరోగ్యం మన సొంతమవుతుందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.జిల్లా కలెక్టర్ దంపతులు సైకిల్ పై 20 కిలోమీటర్లు ప్రయాణం చేసి రామాయణపేట ప్రభుత్వ ఆసుపత్రిని కలెక్టర్ అకస్మికంగా సందర్శించారు. రోగులకు అందిస్తున్న సేవలు, సిబ్బంది హాజరు పట్టిక ఓపి రిజిస్టర్, డెలివరీ రిజిస్టర్, పరిశీలించి వైద్య సిబ్బందికి తగు సూచనలు చేశారు. పేద ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రభుత్వం వైద్య శాఖను బలోపేతం చేస్తూ పటిష్ట కార్యచరణ ద్వారా ముందుకు పోతుందని దానికి అనుగుణంగా వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. సీజనల్ వ్యాధులను దృష్టిలో పెట్టుకొని వైద్య ఆరోగ్యశాఖ అప్రమత్తంగా ఉందని, జిల్లాలోని ఆరోగ్య కేంద్రాలను పటిష్ట పర్యవేక్షణకు కలెక్టర్ కార్యాలయంలో సీసీ కెమెరాల ద్వారా నిగా పెట్టమన్నారు. వైద్యాధికారులు సిబ్బంది అందరూ కూడా సెలవు రోజుల్లో కూడా అందుబాటులో ఉంటూ, వైద్య సిబ్బంది సమయపాలన, మెరుగైన వైద్య సేవలు అందించడంలో ఆదర్శంగా నిలుస్తారన్నారు. ఇంటి పరిసరాలలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని దోమలు వృద్ధి చెందకుండా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ఇప్పటివరకు మలేరియా కేసులు నమోదు కాలేదని, తక్కువ మొత్తంలో నమోదైన డెంగ్యూ , ప్రమాద సాయి కేసులు ఎక్కడ లేవన్నారు, ప్రజలను రక్షించే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రజలందరూ వ్యక్తిగత శారీరక పరిసరాల పరిశుభ్రతపై దృష్టి సారిస్తూ నీళ్లు నిలువ లేకుండా చూసుకుంటున్నట్లయితే ప్రజలందరూ సురక్షితంగా ఆరోగ్యవంతంగా ఉండవచ్చు అన్నారు.రామాయంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో గైనకాలజిస్ట్ లేకపోవడం వల్ల తక్కువ మొత్తంలో ప్రసవాలు జరుగుతున్నాయని గుర్తించడం జరిగిందని తొందర్లోనే గైనకాలజిస్ట్ పోస్టును నింపి అధిక మొత్తంలో ప్రసవాలు జరిగే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. రామాయంపేట ప్రభుత్వ ఆసుపత్రి అన్ని రకాల మౌలిక మౌలిక వసతులతో నిష్ణాతులైన వైద్య నిపుణులు సిబ్బందితో రోగులకు మెరుగైన సేవలు అందుతున్నాయి అన్నారు ఇంకా మెరుగైన సేవలు అందించేందుకు రామాయంపేట ఆసుపత్రిలో వసతులపై ఆ దిశగా చర్యలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.



## రాగివారి ఇంట నిశ్చితార్థ వేడుక

- హాజరైన మెదక్ మాజీ ఎమ్మెల్యే యం. పద్మదేవేందర్ రెడ్డి



**మెదక్ కలెక్టరేట్ ఆగస్టు 3 (సిరి న్యూస్) :** మెదక్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రాగి అశోక్,తాజా మాజీ కౌన్సిలర్ రాగి వనజ దంపతుల పెద్ద కుమారుడు రాగి సుమంత్‌ప్రియాంక ల వివాహా నిశ్చితార్థ వేడుక హైదరాబాద్ కొంపల్లి చంద్రారెడ్డి గార్డెన్ లో ఆదివారం అంగరంగ వైభవంగా జరిగింది.ఈ కార్యక్రమానికి మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు,మాజీ ఎమ్మెల్యే యం.పద్మదేవేందర్ రెడ్డి హాజరయ్యారు.నూతన జంటను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.ఈకార్యక్రమాని కి మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ ఆరేళ్ళ మల్లికార్జున్ గౌడ్,దంపతులు రామాయంపేట తాజామాజీ మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్,మాజీ కౌన్సిలర్లు మామిళ్ళ ఆంజనేయులు, భీమరి కిషోర్,జయరాజ్, నాయకులు లింగారెడ్డి,జుబర్ అహ్మద్,ఫాజిల్,మెహన్ నాయక్,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రతిరోజు ప్రజాసేవలో పబ్బ మహేష్ గుప్తా

- హనుమాన్ దేవాలయానికి సౌండ్ సిస్టం బహూకరణ



**శివంపేట్ ఆగస్టు 3 (సిరి న్యూస్) :** శివంపేట మండల కేంద్రంలోని గంగాయి పల్లి గ్రామంలోని హనుమాన్ దేవాలయం కు రోజు ఉదయం భక్తి గీతాలు పెట్టడానికి గాను యాంప్లివైర్ శివంపేట మండల జెడ్పిటిసి పబ్బ మహేష్‌గుప్తా అందజేశారు. అనంతరం ఇదే గ్రామంలో ఇటీవల మరణించిన కొమ్ముల భాషయ్య కుటుంబ సభ్యులకు రూ 5000 రూపాయలు అందజేశారు. ఈ సందర్భంగా పబ్బామహేష్ గుప్తకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు .ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ యువత అధ్యక్షుడు పవనకుమార్ గుప్తా ,ఎమ్మార్పీఎస్ జిల్లా అదక్షులు చెట్లపల్లి యాదగిరి ,మన్నె సదానందం, హుస్సేన్, నరేష్, అర్జున్ ,మరియు యువకులు తదితరులు పాల్గన్నారు.



## కాళీమాత అమ్మవారి సన్నిధిలో మెదక్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షురాలు పద్మాదేవేందర్ రెడ్డి





**వెల్దుర్తి, ఆగస్టు 3 (సిరి న్యూస్) :** గ్రామ దేవతలను ఆరాధించడం తెలంగాణ సంస్కృతిలో భాగమని మెదక్ జిల్లా అధ్యక్షురాలు పద్మ దేవేందర్ రెడ్డి నర్సాపూర్ శాసనసభ్యురాలు సునీత రెడ్డి అన్నారు. ఆదివారం శ్రావణ మాస కాళీ మాతా బోనాల పండుగ సందర్భంగా వెల్దుర్తి మండలం జలాల్పూర్ గ్రామంలో వెలిసిన కాళీమాత అమ్మవారి బోనాల పండుగకు ముఖ్యఅతిథిగా విచ్చేసి అమ్మవారి ఆశీర్వాదం తీసుకున్నారు. ఆ గ్రామ ప్రజలు, గ్రామీణ సంస్కృతికి అద్దం పట్టేలా బోనాలు చేసుకొని ఆలయానికి చేరుకున్నారు. కాళీ మాతా ఆలయంలో ప్రత్యేక పూజలు అనంతరం వారు మాట్లాడుతూ కాళిమాత తల్లి దయతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలన్నారు పాడి పంటలకు ఆయుర్ ఆరోగ్యాలకు గ్రామదేవతల ఆశీస్సులు ఉండాలన్నారు ప్రజలు సంస్కృతి సాంప్రదాయాలను భవిష్యత్ తరాలకు అందించాలన్నారు. గ్రామ ప్రజలకు కాళీ మాతా తల్లి పండుగ శుభాకాంక్షలు తెలుపారు. గత సంస్కృతి సంప్రదాయాలు కనిపించాయి ప్రజలంతా ఉత్సాహంగా ఊరేగింపులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త సత్యనారాయణ, గ్రామ తాజా మాజీ సర్పంచ్ రంగీ లతకృష్ణ, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు భూపాల్ రెడ్డి, మాజి జెడ్పిటిసి రమేష్ గౌడ్, మోహన్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.





# లోక కల్యాణార్థం 18వ పాద యాత్ర

• ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**పటాన్ చెరు, ఆగస్టు 3 (సిరి న్యూస్) :** దైవ చింతన తో నే మానసిక ప్రశాంత చేకూరుతుందని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం నాడు పట్టణం లోని ఉమా మహేశ్వర స్వామి దేవాలయం నుండి లోక కళ్యాణార్థ నిమిత్తం బొంతపల్లి శ్రీ వీరభద్ర స్వామి దేవాలయం వరకు 18 వ మహా పాదయాత్ర కార్యక్రమం ఆదివారం ఘనంగా ప్రారంభమైంది. పటాన్ చెరు ఉమా మహేశ్వర స్వామి ఆలయం నుండి ప్రారంభమైన ఈ పాదయాత్రను వీర శైవ లింగాయత్ సమాజం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి పాదయాత్రను పటాన్ చెరు నియోజకవర్గ శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి బీఆర్ఎస్ తో పాటు పార్టీ కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి, కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ లు కూడా సంయుక్తము గా ప్రారంభించా రు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం శ్రావణ మాసంలో నిర్వహించే ఈ మహా పాదయాత్ర సామాజిక ఐక్యతను, భక్తి భావాన్ని పెంపొందించే దిశగా సాగుతోందని, సమాజం లోని ప్రతి ఒక్కరూ భక్తి పరవశంతో పాల్గొనడం ఎంతో ఆనందదాయకం అని పేర్కొన్నారు. ఎం డి ఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు మాదిరి పృథ్వీ రాజ్ కూడా పాల్గొని తన సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమం లో ఇంకా లింగాయత్ సంఘం నాయకులు పోచారం అశోక్, సుధాకర్, చంద్రశేఖర్, బస్వరాజు, విజయ్, శ్రీధర్, రాజు, రాములు సార్, తదితరులు పాల్గొన్నారు. పాదయాత్రను ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న లింగాయత్ సమాజాన్ని పలువురు అభినందించారు.

# పార్టీలకతీతంగా పథకాల అమలు

• ఖేడ్ మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్



**నారాయణఖేడ్ ఆగస్టు 03 (సిరి న్యూస్) :** పార్టీలకతీతంగా అర్హులైన పేదలందరికీ ప్రభుత్వ పథకాలు అందజేస్తామని నారాయణఖేడ్ మున్సిపల్ తాజా మాజీ వైస్ చైర్మన్ దారం శంకర్ పేర్కొన్నారు. ఆదివారం నారాయణఖేడ్ మున్సిపాలిటీ పరిధిలోని 2, 3వ వార్డుల పరిధిలో నూతన రేషన్ కార్డు లబ్ధిదారులకు సంబంధిత ఉత్తర్వుల ధ్రువపత్రాలను ఆయన ఇంటింటికీ వెళ్లి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దారం శంకర్ మాట్లాడుతూ..నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి, నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తున్నారన్నారు. గత పాలకులు పదేళ్లపాటు అధికారంలో ఉన్నా రేషన్ కార్డుల విషయాన్ని పట్టించుకోలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం అర్హులైన ప్రతి ఒక్కరికీ సన్నబియ్యం, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు వంటి పథకాలను నిష్పక్షపాతంగా అందజేస్తుందని పేర్కొన్నారు. ప్రజల మధ్య తిరుగుతూ స్థానిక సమస్యలు అడిగి తెలుసుకున్న ఆయన, త్వరితగతిన వాటి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు నర్సింలు, ఉప్పరి రాములు, మహేష్, చాకలి వీరేశం, ఏక్ నాథ్, రవి పాల్గొన్నారు.

# 18వ సారి పాదయాత్ర చేపట్టడం అభినందనీయం

• మహా పాదయాత్రలో పాల్గొన్న అమీన్ పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహా గౌడ్



**అమీన్ పూర్ ఆగస్ట్ 3 (సిరి న్యూస్) :** పటాన్ చెరు నియోజక వర్గం వీరశైవ లింగాయత్ సమాజ్ ఆధ్వర్యంలో విశ్వశాంతి కోసం పట్టణంలోని ఉమామహేశ్వర దేవాలయం నుంచి బొంతపల్లి వీరభద్ర స్వామి దేవాలయానికి నిర్వహిస్తున్న పాదయాత్రలో పాల్గొన్న అమీన్ పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్. ఈ సందర్భంగ ఆయన మాట్లాడుతు విశ్వశాంతి సమారస్యానికై వీరశైవ లింగాయత్ లు గత 18 సంవత్సరాలుగ పాదయాత్రను చేపట్టడం అభినందనీయం అని అన్నారు. సమాజంలో కుల, వర్ణ, లింగ వివక్షతను వ్యతిరేకించి సమ సమాజం కోసం పోరాడిన అభ్యుదయ వాది మహాత్మా బసవేశ్వరునీ అడుగుజాడలలో నడుస్తూ ఆయన బోధించిన ప్రవచనాలను పాటిస్తూ వీరశైవ లింగాయత్ లు సమ సమాజ స్థాపనకు కృషి చేస్తున్నారని కొనియాడారు. సమాజ హితం కోసం పాటుపడే వీర శైవ లింగాయత్ లకు తాము పూర్తి సహకారం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కొల్లూరు మల్లేష్, పోచారం అశోక్, ఇంద్రేశం జ్ఞానేశ్వర్, మహా పాదయాత్ర సభ్యులు పాల్గొన్నారు

# పోచమ్మతల్లి బోనాల ఉత్సవాలు

• భక్తులతో కిటకిటలాడిన పోచమ్మతల్లి దేవస్థానం

• ఆకట్టుకున్న బోనాలు పోతరాజుల విన్యాసాలు



**గుమ్మడిదల రూరల్, ఆగస్టు 3 (సిరి న్యూస్) :** పోచమ్మతల్లి అమ్మవారి బోనాలు పోతరాజుల విన్యాసాలతో గ్రామస్తులను ఆకట్టుకున్నాయి గుమ్మడిదల మండలం మంబాపూర్ గ్రామంలో గ్రామ పంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో ఆదివారం అంగరంగ వైభవంగా పోచమ్మ తల్లి అమ్మవారికి బోనాలు ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు మహిళలు శివసత్య పునకాలతో అమ్మవారి దేవాలయ ప్రాంగణమంతా భక్తులతో కిటకిట లాడింది ప్రతి ఏటా శ్రావణమాసం లో నిర్వహించే బోనాల ఉత్సవాలను పురస్కరించుకొని అమ్మవారికి మొక్కుబడులు భారీగా చెల్లించుకున్నారు అశేష భక్తిశ్రద్ధలతో అమ్మవారికి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.

# ఘనంగా స్నేహితుల దినోత్సవం





**గుమ్మడిదల, ఆగస్టు 3 (సిరి న్యూస్) :** స్నేహానికి కుల మతాలు లేవు, ఉన్నోడు లేనోడు అన్న తారతమ్యాలు లేవు, చిన్నోడు పెద్దోడు అన్న బంధాలు లేవు, మగ ఆడ అన్న తేడాలు లేకుండా అందరూ ఆనందోత్సవంగా జరుపుకునే స్నేహితుల దినోత్సవం. ప్రతి ఏటా ఆగస్టు మొదటి ఆదివారం స్నేహితుల దినోత్సవాన్ని జరుపుకోవడం జరుగుతుంది. అందులో భాగంగానే ఆదివారం నాడు గుమ్మడిదల మండలంలో స్నేహితుల దినోత్సవాన్ని ఆనందోత్సవంగా జరుపుకున్నారు. ఉదయం గ్రామాలలో పాఠశాల పిల్లల లో మాత్రం స్నేహితుల దినోత్సవ సందడి కనిపించింది. చాలామంది ఫ్రెండ్ షిప్ బ్యాండ్లను కొనుగోలు చేసి తమ మిత్రులకు చేతులకు కట్టి శుభాకాంక్షలు తెలియపరచుకున్నారు. యువత మాత్రం కేక్ కట్ చేసి ఒకరినొకరు ఆలింగన్నము చేసుకొని శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.

# ద్విచక్ర వాహనాలు ఢీ

• ఇద్దరికి గాయాలు

• మానవత్వాన్ని చాటుకున్న పోతుల మైపాల్ రెడ్డి



**నారాయణఖేడ్ ఆగస్టు 3 (సిరి న్యూస్) :** నారాయణఖేడ్ మండల పరిధిలోని జగన్నాథ్‌పూర్ రహదారిపై ఆదివారం రెండు బైకులు ఎదురెదురుగా ఢీకొని ఇద్దరికీ గాయాలైన సంఘటన ఎదురెదురుగా ఢీకొనడంతో మెత్రి నాగేష్ , తోర్నల్ నర్సింలు, తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటన జరిగిన సమయంలో ఆ దారిన వెళ్లుతున్న పోతుల మైపాల్ రెడ్డి, ఈ సంఘటనను చూసి తన వాహనంలోనే బాధితులను నారాయణఖేడ్ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై స్థానికులు ఆయన మైపాల్ రెడ్డి ని అభినందించారు.

# 13 న ఛలో హైదరాబాద్

- ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ..



**హత్నూర, ఆగస్టు 03,(సిరి న్యూస్):** వికలాంగుల చేత పింఛన్ల మహాగర్జన మహాసభను విజయవంతం చెయ్యాలని మండల కేంద్రమైన హత్నూరలో నల్లోల్ల ప్రవీణ్ కుమార్ మాదిగ అధ్యక్షతన వహించి ఎమ్మార్పీఎస్ 31వ సంవత్సర ఆవిర్భావ దినోత్సవం వేడుకలో ఆదివారం మైస గల్ల బుచేంద్ర ఎంఆర్పిఎస్ జెండా ఎగరవేశాడు.ఆయన మాట్లాడుతూ 31 సంవత్సరాల ఎమ్మార్పీఎస్ సుదీర్ఘ పోరాటంలో పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ స్ఫూర్తితో మాదిగలు ఆత్మగౌరవాన్ని తీసుకొచ్చిన ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరించడం జరిగిందనీ, ఎస్సీ వర్గీకరణ సాధించుకోవడం ద్వారా 59 ఉపకులాలకు సమన్యాయం జరిగింది. ఎమ్మార్పీఎస్, ఎస్సీ ,ఎస్టీ బీసీ, మైనారిటీ అగ్రకుల పేదల అనగారిన వర్గాల కోసం అనేక పోరాటాలు చేసి ఫలితాలు సాధించడం జరిగిందనీ, అందులో ఆరోగ్యశ్రీ కార్డు, వికలాంగుల వృద్ధులు వితంతువుల ఒంటరి మహిళల పెన్షన్ , రేషన్ బియ్యం కోటా పెంపు కొరకు మహిళల అత్యాచారాలపై వారికి న్యాయం చేయటం కోసం ఫాస్ట్ ట్రాక్ కోర్టుల ఏర్పాటు, అత్యున్నత భారత రాజ్యాంగాన్ని కాపాడటంతో పాటు, హక్కుల కొరకు పోరాటాలు చేసి విజయం సాధించింది. భవిష్యత్తులో రాజ్యాధికారం కోసం సబ్బండ పేద వర్గాలను ఐక్యం చేస్తూ పద్మశ్రీ మందకృష్ణ మాదిగా పోరాటంలో ఎస్సీ ,ఎస్టీ ,బీసీ మైనార్టీ ,అగ్రకుల పేదలందరూ భాగస్వాములు కావాలని అంబేద్కర్ ఆశయ సాధన కోసం మందకృష్ణమాది అడుగుజాడల్లో నడవాలని పిలుపునివ్వడం జరిగింది. అంతే కాకుండా ఆగస్టు 13న చలో హైదరాబాద్ వికలాంగుల చేయూత పెన్షన్ల మహాగర్జన బహిరంగ సభను విజయవంతం చేయాలని, ప్రభుత్వం మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేస్తున్నాం అని అన్నాడు.ఈ కార్యక్రమంలో నల్లోల్ల మొగులయ్య మాదిగ , సీనియర్ నాయకులు మచ్కురి సాయిలు, ఎమ్మార్పీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి, నల్లోల్ల ప్రవీణ్ కుమార్, నల్లోల్ల పెంటయ్య, టైగర్ నరేందర్ , పండుగ బాలకిషన్,వలిగారి లక్ష్మినారి ,ఆశనోల్ల దుర్గాదాస్, నల్లోల్ల ప్రభు, కొండగళ్ల మల్లేష్, బక్కోల్ల నర్సింలు,చిలిపి చెట్టి ఎల్లయ్య,నల్లోల్ల దశరథ్, పొట్లగల్ల నాగేష్, విజయ్, రాజలింగం, పసుల నారాయణ,వృద్ధులు ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యాధికారిని కలిసిన ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘ నాయకులు



**సంగారెడ్డి ప్రతినిధి, ఆగస్టు 3 (సిరి న్యూస్) :** జిల్లా విద్యాధికారి కార్యాలయంలో సంగారెడ్డి జిల్లా విద్యాధికారి ఎస్. వెంకటేశ్వర్లు ని కలిసి పలు అంశాలపై చర్చించడం జరిగింది. పదోన్నతులలో రూల్ అఫ్ రిజర్వేషన్స్ కచ్చితంగా పాటించి పారదర్శకంగా నిర్వహించాలని సూచించడం జరిగింది. ఈ సందర్బంగా పదోన్నతులు ఇస్తున్నందుకు ప్రభుత్వంకు విద్యాధికారి ద్వారా కృతజ్ఞతలు తెలపడం జరిగింది. అలాగే ఉపాధ్యాయుల సర్దుబాటులో సలహాలు సూచనలు చేసిన గౌరవ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మేడం కి, అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్ కి సర్దుబాటు విజయవంతగా పూర్తి చేసిన డిఈవో కి, కార్యాలయ సిబ్బందికి ధన్యవాదములు తెలపడం జరిగింది. పాల్గొన్నవారు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చవాన్ సుభాన్ సింగ్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కుర్రి చంద్రశేఖర్, జిల్లా అధ్యక్షులు పెద్దాపురం దుర్గయ్య, మునిపల్లి మండల కార్యదర్శి రవీందర్ పాల్గొన్నారు.

# అక్రమంగా తిన్న గొర్రెల డబ్బులను కక్కించాలి

- జీఎంపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉడుత రవిందర్




**సిద్దిపేట ప్రతినిధి, ఆగస్టు 3 (సిరి న్యూస్) :** గత ప్రభుత్వ హయాంలో గొల్ల,కురుమల సంక్షేమానికి ప్రవేశపెట్టిన గొర్రెల పంపిణీ పథకంలో అక్రమంగా తిన్న గొర్రెల డబ్బును కక్కించాలని గొర్రెలు మేకల పెంపకందార్ల సంఘం (జి.ఎం.పి.ఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉడుత రవిందర్ డిమాండ్ చేశారు. ఆదివారం సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో మూడో జిల్లా మహాసభ జిల్లా కార్యదర్శి ఆలేటి యాదగిరి అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభకు ఉడుత రవీందర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ,గత ప్రభుత్వం గొల్ల,కురుమలను కోటీశ్వరులను చేస్తామని ప్రవేశపెట్టిన గొర్రెల పంపిణీ పథకంలో గొల్ల,కురుమలకంటే ఎక్కువగా కొంత మంది పశుసంవర్ధక శాఖ అధికారులు, దళారులు లాభపడ్డారని, అవినీతిని అరికట్టాలని అనేకసార్లు విన్నవించినా పట్టించుకోలేదని ఆరోపించారు. గతంలో ఏ సి బి విచారణలో రూ.ఏడు వందల కోట్లు అవినీతి జరిగినట్లు ప్రకటించగా, ప్రస్తుతం ఈ డి వెయ్యి కోట్ల అవినీతి జరిగినట్లు ప్రకటించిందని,ఈ కేసుల విచారణ మరింత వేగవంతం చేసి అన్ని జిల్లా,మండల స్థాయిలో పూర్తిస్థాయిలో వివరాలు రాబట్టాలనీ కోరారు. సమగ్ర విచారణ జరిపితే మరిన్ని కోట్ల అవినీతి బయటపడే అవకాశం ఉందని తెలిపారు. అధికారులు, దళారులు గొల్ల కురుమల డబ్బులను పందికొక్కు ల్లా మెక్కారని ఆ అవినీతి డబ్బు ను వెంటనే కక్కించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇదే క్రమంలో కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతి సాకుతో గొర్రెల పంపిణీ పథకాన్ని పక్కకు పెట్టే కుట్ర చేస్తుంది. అది గనుక జరిగితే గొల్ల,కురుమలు ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.

# బోనాలు తెలంగాణ సంస్కృతికి ప్రతీక

- పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



**పటాన్ చెరు, ఆగస్టు 3, (సిరి న్యూస్) :** బోనాల పండుగ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక అని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. శ్రావణ మాసం పురస్కరించుకొని భారతి నగర్ డివిజన్ పరిధిలోని బొంబాయి కాలనీలో ఉన్న పోచమ్మ, ఎల్లమ్మ బోనాల ఉత్సవాల కార్యక్రమానికి ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి కరుణాకటాక్షాలతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఐలేష్, నర్సింహ, రవీందర్ రెడ్డి, సామ్యూల్, వినయ్, తదితరులు పాల్గొన్నారు.



# 13, 22వ తేదీలలో సదరం శిబిరం

**సంగారెడ్డి ప్రతినిధి, ఆగస్టు 3 (సిరి న్యూస్) :** 2025 సంవత్సరం ఆగస్టు నెలకు సంబంధించిన యూడిఐడి (సదరం) క్యాంప్ నకు సంబంధించిన తేదీలు 13, 22వ తేదీలలో యూడిఐడి (సదరం) శిబిరం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సంగారెడ్డి నందు నిర్వహించబడును. యూడిఐడి పోర్టల్లో పునరుద్ధరణ, కొత్తగా ధరఖాస్తు కొరకు నిరంతరం స్లాట్స్ బుక్ చేసుకొనే అవకాశం ఉంది. కావున యూడిఐడి పోర్టల్ ద్వారా స్లాట్ రిజిస్టర్ చేసుకొని తర్వాత ఫోన్ కాల్ ద్వార కానీ మెసేజ్ ద్వారా కానీ మీకు సందేశం అందిన వారు మాత్రమే యూడిఐడి క్యాంప్ నకు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సంగారెడ్డి యందు హాజరు కాగలరని తెలుపనైనది. క్యాంప్ నకు వచ్చేవారు స్లాట్ పేపర్, ఆధార్ కార్డ్ జిరాక్స్, పాస్ ఫోటో, సంబధిత మెడికల్ రిపోర్ట్స్ తీసుకొని తప్పనిసరిగా హాజరు కాగలరని సంగారెడ్డి జిల్లా వైద్యాధికారి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# రెండు బైక్ లు ఢీ

- ముగ్గురికి తీవ్ర గాయాలు



**చిన్న శంకరంపేట ఆగష్టు 3 (సిరి న్యూస్) :** మండలంలోని అగ్రహారం గ్రామానికి చెందిన శంకరయ్య టీవీఎస్ ఎక్సెల్ పై వెళుతుండగా మెదక్ నుండి చేగుంట కి వెళుతున్న జంగరాయి కి చెందిన ఇద్దరు యువకులు వారి బైకు తో శంకరయ్య టీవీఎస్ ఎక్సెల్ బండిని డీ కొట్టారు . ఈ ప్రమాదంలో శంకరయ్య కి తీవ్ర గాయాలు కాగా కుటుంబ సభ్యులు మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ ప్రైవేట్ ఆస్పత్రికి తరలిచారు.



# బీఆర్ఎస్ కార్యకర్తలకు అండగా ఉంటానని భరోసా

• ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

**సంగారెడ్డి ప్రతినిధి, ఆగస్టు 3 (సిరి న్యూస్) :** కొండాపూర్ మండలంలోని అనంతసాగర్ గ్రామంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, ఆ గ్రామ మాజీ ఉప సర్పంచ్ రఘునాథ్ రెడ్డి, తండ్రి అనారోగ్యంతో మరణించినారు. వారి కుటుంబాన్ని సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ పరామర్శించారు. తేర్పోల్ గ్రామానికి చెందిన బోయినీ ప్రసాద్ అనే కార్యకర్త అకాల మరణం పట్ల వారి కుటుంబాన్ని పరామర్శించరు. వారి కుటుంబాలకు బి ఆర్ ఎస్ పార్టీ అండగా ఉంటుందని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ధైర్యం చెప్పారు. ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకురావాలని తను అండగా ఉంటానని భరోసా కల్పించారు.<ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ వెంట మండల పార్టీ అధ్యక్షులు మ్యాకం విఠల్, జనరల్ సెక్రటరీ గోవర్దన్ రెడ్డి, నాయకులు ఇంద్రారెడ్డి, వహీద్, కిరణ్, జాలిల్, రాములు, భూపాల్ గౌడ్, అజీమ్,కుమార్, శ్రీశైలం అజీమ్, నర్సింలు, సంగమేశ్వర్,...... తేర్పోల్ లో మాజీ ఎంపీటీసీ మోహన్ గౌడ్, మాజీ ఆత్మ కమిటీ డైరెక్టర్ శేఖర్, కిష్ట రెడ్డి, హరిదాస్ పూర్ మాజీ సర్పంచ్ షాఫీ, మమ్మద్, డి నారాయణ, ఏ ప్రభు, ఎర్ర నందు, రహీం, మరియు యువకులు.

# హలో నేనండి..

• వినియోగం లేని బస్టాండ్‌ను • నాతో మీకు ప్రమాదమే



**(సిరి న్యూస్ గుమ్మడిదల):** పురపాలక సంఘం కేంద్రమైన గుమ్మడిదలలోని ఎవరికి ఉపయోగపడని బస్టాండ్ ను నేనండి. జాతీయ రహదారి అధికారులు నన్ను ఏర్పాటు చేసి గాలికి వదిలేశారు. నేను ఎవరికి ఉపయోగం లేకుండా పోయాను. అయినప్పటికీ బాటసారులకు నిలువు నీడ ఇద్దాం అనుకున్న గుర్తు తెలియని వ్యక్తులు ఢీకొట్టడంతో పూర్తిగా వంగిపోయి ఎప్పుడు కింద పడిపోతానో తెలియని పరిస్థితి. ఈ విషయమై తరచుగా కొందరు బస్టాండ్ కింద కూర్చోవడం జరుగుతుంది ఎప్పుడు కింద పడిపోతుందో తెలియని సందర్భం ఉన్నందున జాగ్రత్త ఉండాలని కోరుతున్నాం. ఈ విషయమై సంబంధిత శాఖ అధికారులు స్పందించి నిరుపయోగంగా ఉన్న బస్టాండ్లను వినియోగంలోకి తీసుకురావాలని ప్రయాణికులు, గ్రామస్తులు కోరుతున్నారు.

# భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షునిగా నరసింహారెడ్డి

• పలు కార్మిక సంఘాల నాయకుల సన్మానం



**పటాన్ చెరు, ఆగస్టు 3 (సిరి న్యూస్):** (రాష్ట్ర భవన నిర్మాణ కార్మిక సంఘం ఐ ఎన్ టి యు సి అధ్యక్షులుగా కొల్కురి నరసింహారెడ్డి నియామకం అయ్యారు. ఈ మేరకు జాతీయ భవన నిర్మాణ కార్మీక సంఘం అధ్యక్షులు ఆర్. సి. కుంతీయా ఉత్తర్వులు జారీ చేశారు.ఈ నేపథ్యంలో ఏషియన్ పెయింట్స్ ఐఎన్టీయూసీ కార్మిక సంఘం నాయకులు కోలుకురి నర్సింహారెడ్డి ని పెద్ద ఎత్తున సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర భవన నిర్మాణ కార్మిక సంఘంఎన్ని కైన తనకు ఐఎన్టీయూసీ అధ్యక్షులుగా జిల్లాలో గత 20 సంవత్సరాలుగా సంఘటిత అసంఘటిత కార్మికుల కొరకు ఐఎన్టియుసి తరఫున పోరాటం చేస్తున్నామని చెప్పారు. త్వరలోనే భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర, జిల్లా కమిటీలను పూర్తి స్థాయి లో నియమిస్తామని అన్నారు. అఖిలభారత ఐ ఎన్ టి యు సి అధ్యక్షులు డాక్టర్ జి సంజీవ రెడ్డి, అఖిల భారత భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు ఆర్ సి కుంతీయ ఆదేశాలతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి, కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి దృష్టికి కార్మిక సమస్యలను తీసుకువెళ్ళి కార్మిక హక్కులను కాపాడుతూ వారి సమస్యలను పరిషరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏషియన్ పెయింట్స్ ఐఎన్టియుసి కార్మిక సంఘం నాయకులు అమర్ సింహారెడ్డి, ఆంటోనీ, శ్రీధర్, కరుణాకర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, మహేష్, కిష్టయ్య, నాగరాజు గౌడ్, రాజశేఖర్ రెడ్డి, సురేష్, వై వి గౌడ, బీసెట్టి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు




# కంచలేని ట్రాన్స్ ఫార్మర్‌ను తగిలి ఆవు మృతి

**నారాయణఖేడ్ ఆగస్టు 3 (సిరి న్యూస్) :** పట్టణంలో నీ ప్రధాన రహదారిపై కంచ లేని విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ను తగిలి ఆవు అక్కడికి అక్కడే మృతి. దీనిపైనే ఆధారపడ్డ యజమాని హనీఫ్ ఇది మృతి చెందడంతో 40 వేల రూపాయల ఆస్తి నష్టం జరిగిందని తెలిపారు. రోజు మాదిరిగానే మేపడానికి తీసుకువెళ్లి తిరిగి ఇంటికి వస్తున్న సమయంలో ప్రధాన రోడ్డుపైనే కంచ లేకుండా ఉన్న ట్రాన్స్ఫార్మర్లను తగలడంతో ఆవు మృతి చెందిందని ఆయన తెలిపారు. దీనిపైనే కుటుంబం ఆధారపడి ఉందని రోజు అమ్మిన పాలతో కుటుంబాన్ని నెట్టుకు వస్తున్న అన్నారు. ఇది మృతి చెందడంతో నా కుటుంబం రోడ్డున పడుతుందని ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన కోరారు.



# కురుమ సంఘం కార్యవర్గ ఎంపిక



**నారాయణ ఖేడ్ ఆగస్టు 3 (సిరి న్యూస్):** నారాయణఖేడ్ పట్టణ కురుమ సంఘం కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. కురుమ సంఘం అధ్యక్షుడిగా జి. కాశీనాథ్, ఉపాధ్యక్షుడిగా నర్సింలు, ప్రధాన కార్యదర్శిగా మాణిక్, సహాయ కార్యదర్శిగా బీరప్ప, కోశాధికారిగా మల్లేష్, సలహాదారుడిగా శ్రీనివాసులను ఎన్నుకున్నారు. కురుమ సంఘం సమస్యల పరిష్కారం కోసం సంఘం పనిచేస్తుందని అధ్యక్షుడు కాశీనాథ్ తెలిపారు.



# ఎండు గంజాయిని తరలిస్తున్న వ్యక్తి అరెస్టు

**అమీన్ పూర్ ఆగస్ట్ 3 (సిరి న్యూస్) :** పటాన్ చెరువు నియోజకవర్గం రుద్రారం గ్రామ సమీపంలో జిల్లా ప్రోహబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి నవీన్ చంద్ర ఆదేశాల మేరకు జిల్లా టాస్క్ ఫోర్స్ మరియు పటాన్చెరు ఎక్సైజ్ పోలీసులు సంయుక్తంగ రుద్రారం గ్రామం వద్ద వాహనాల తనిఖీలు చేపట్టారు, ఈ తనికిల్లో త్రిపుర రాష్టానికి చెందిన మంగల్ డబేర అనే వ్యక్తి పల్సర్ బైక్ పై అక్రమంగా తరలిస్తున్న ఐదున్నర కిలోల ఎండు గంజాయి పట్టుకొని, నిందితుడి నుండి ఒక చరవాణి, ఒక ద్విచక్ర వాహనాన్ని స్వాధీన పరచుకొని కేసు నమోదు చేసి పటాన్చెరు ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ తనిఖీల్లో టీటీఎఫ్ సిఐ శంకర్, పట్టాన్ చెరు ఎక్సైజ్ సీఐ పరమేశ్వర్ గౌడ్, ఎస్సైలు హనుమంతు, అనుదీప్, కానిస్టేబుల్స్ అరుణ జ్యోతి, సాయి, రాజేష్, తదితర ఎక్సైజ్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

Published by **Badhe Jayasree** on behalf of **Siri Media**. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : **9697889922**. E-Mail : **siridailynews@gmail.com**.